W-41

**ENTRANCE EXAMINATION 2012**

# M.Phil. TELUGU

**Time: 2 Hours** **Max. Marks : 75**

**HALL TICKET No.**

1. Enter your Booklet Code and Hall Ticket Number in the appropriate space provided above and on the OMR answer sheet also without fail.
2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type leading to disclosure of their identity in any part of their answer book or objective paper or OMR Answer Sheet.
3. Answers are to be marked on the OMR Answer sheet following the instructions provided thereupon.
4. There are 75 Objective type questions in this paper. All are compulsory to all. Each question is worth ONE MARK.
5. Hand over both the question paper booklet and OMR Answer sheet at the end of the examination.
6. No additional sheets will be provided. Rough work can be done in the question paper itself / space provided at the end of the booklet.

W- 41

# M.Phil. TELUGU : 2011

## OBJECTIVE TYPE QUESTIONS ( MARKS – 75)

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం ఉంటుంది. దానిని O.M.R. షీట్ లో గుర్తించండి.

1.మొట్టమొదటి పూర్తి తెలుగు శాసనం ఏశతాబ్దికి చెందింది -

A. 5 వ శతాబ్ది B. 8 వ శతాబ్ది C. 6 వ శతాబ్ది D. 10 వ శతాబ్ది

2. గాథా సప్తశతి లో ఎన్ని గాథలు ఉన్నాయి -

A. 100 B. 700 C. 300 D. 107

3. యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో ఉన్న పద్యాలు -

A. మధ్యాక్కర B. సీసం C. కందం D. తరువోజ

4. " శారదరాత్రు లుజ్జ్వల లసత్తర తారక హారపంక్తులన్" .... అనే పద్యం

A. తిక్కన విరాటపర్వం లోని మొదటి పద్యం B. నన్నయ భారతంలోని చివరి పద్యం

C. ఎఱ్ఱన అరణ్యపర్వంలోని మొదటి పద్యం D. అథర్వణుని భారతం లోనిది

5. విభక్తి ప్రాధాన్యంగల కావ్యప్రక్రియ -

A. శతకం B. పదకవిత C. వచనాలు D. ఉదాహరణ

6. ఎర్రన నృసింహపురాణానికి మరోపేరు –

A. ప్రహ్లాదవిజయం B. వరాహపురాణం C. లక్ష్మీనరసింహావతార కథ D. చెంచులక్ష్మీ పరిణయం

7. మూలఘటిక కేతన దశకుమార చరిత్రను వీరికి అంకిత మిచ్చాడు –

A. ఖడ్గ తిక్కన B. కవి తిక్కన C. మనుమ సిద్ధి D. హరిహరనాథుడు

8. తెలుగులో ధర్మశాస్త్ర గ్రంథము –

A. భోజ రాజీయము B. ప్రబోధ చంద్రోదయము C. మనుధర్మశాస్త్రము D. విజ్ఞానేశ్వరీయము

9. కావ్యావతారికలో స్వప్నవృత్తాంతమును చెప్పిన కవి –

A. నన్నయ B. తిక్కన C. నన్నెచోడుడు D. ఎఱ్ఱన

10. తెలుగులో తొలి కథాకావ్యం –

A. దశకుమార చరిత్ర B. ఉత్తర హరివంశం C. సింహాసన ద్వాత్రింశిక D. పంచతంత్రము

11. మలయమారుత కవి అని వీనికి ప్రసిద్ధి –

A. నంది మల్లయ B. శ్రీనాథుడు C. ఘంట సింగన D. నాచన సోమన

12. రాయల ఆస్థానంలోని అరణపు కవి –

A.తెనాలి రామకృష్ణ B. నంది తిమ్మన C. అయ్యలరాజు రామభద్రుడు D. భట్టుమూర్తి

13. యక్షగానము అను సమస్తపదాన్ని గానపణితి అనే అర్థంలో వాడిన కవి –

A. నన్నెచోడుడు B. కందుకూరి రుద్రకవి C. త్యాగరాజు D. శ్రీనాథుడు

14. చిలుకచేత కథచెప్పించిన కవి –

A. పాలవేకరి కదిరీపతి B. దూబగుంట నారాయణ కవి
C. కొఱవి గోపరాజు D. అయ్యలరాజు నారాయణామాత్యుడు

15. ఇది ఉత్తర ద్రావిడ భాష –

A. గదబ B. తోద C. నాయకి D. మాల్తో

16. Syllable అనే మాటకు తెలుగు పర్యాయపదం -

A. అక్షరం B. వర్ణం C. హల్లు D. సవర్ణం

17. తెలుగు సంస్కృత జన్యమని నిరూపించడానికి ప్రయత్నించినవారు -

A. వజ్ఝల చిన సీతారామశాస్త్రి B. చిలుకూరి నారాయణరావు

C. కోరాడ రామకృష్ణయ్య D. చిన్నయ సూరి

18. ద్రావిడ భాషలకు సంస్కృతానికి జన్యజనక సంబంధం లేదని నిరూపించిన వారు -

A. గ్రియర్సన్ B. కిటెల్ C. కాల్డ్వెల్ D. చిలుకూరి నారాయణరావు

19. శాసనాల్లో లిపి పరిణామాన్ని నిరూపించే శాస్త్రం -

A. Epigrapny B. Orthograpny C. Geography D. Pictography

20. ధ్వని భేదాన్ని వీటి ఆధారంగా గుర్తిస్తారు -

A. నాదతంత్రులు B. స్థానములు C. స్థాన కరణాలు D. కరణములు

21. ఇది శూన్య పదాంశానికి (Zero Allomorph) ఉదాహరణ -

A. అల్లుడు B. ఇప్పు C. శ్రీరాములు D. మనుమరాలు

22. ఆంధ్ర మహాభారతం అరణ్య పర్వంలో ఎఱ్ఱన రచన ఇక్కడ నుండి ప్రారంభమయినది

A. ఆశ్వాసం.3 . పద్యం. 142 B. ఆశ్వాసం. 3. పద్యం. 141

C. ఆశ్వాసం. 4. పద్యం 141 D. ఆశ్వాసం. 4 . పద్యం . 142

23. పతంజలి రచించిన వ్యాకరణ గ్రంథం -

A. మహాభాష్యం B. వాక్యపదీయం C. సిద్ధాంతకౌముది D. అష్టాధ్యాయి

24. తెలుగు ఈ ఉపకుటుంబానికి చెందినది

A. దక్షిణ ద్రావిడం B.ఉత్తర ద్రావిడం C. మధ్య ద్రావిడం D. మూలద్రావిడం

25. ఈ కింది పదాలలో ఒకదానిలోని చకారం దంతమూలీయం -

A. చంద్రుడు B. చింపువు C. చంపు D. చంపకం

26. ఋ ౠ ఌ ౡ ట ఠ డ ఢ ణ ర ష లను ఈ పేరుతో వ్యవహరిస్తారు -

A. తాలవ్యాలు B.కంఠోష్మాలు C. మూర్ధన్యాలు D. ఊష్మాలు

27. పుస్తకములు – పుస్తకాలు , దుముకు – దూకు .. ఇందలి ధ్వని పరిణామం

A. వర్ణలోపం B. లోపదీర్ఘత C. వర్ణాధిక్యం D. వర్ణవ్యత్యయం

28. తెలుగుకు వచ్చిన సంప్రదాయ వ్యాకరణాలు ఈ విభాగానికి చెందినవి

A. తులనాత్మక వ్యాకరణం B. చారిత్రాత్మక వ్యాకరణం

C. సంకలనాత్మకవ్యాకరణం D. వర్ణనాత్మకవ్యాకరణం

29. రసము కిన్నిష్ఠము

A. కవి నిష్ఠము B. అనుకార్య నిష్ఠము C. అనుకరణ నిష్ఠము D. సామాజిక నిష్ఠము

30. గంగాయాం ఘోషః దీనికి ఉదాహరణ

A. ఉపాదాన లక్షణ B. సారోపలక్షణ C. లక్షణ లక్షణ D. సాధ్యవసాయ లక్షణ

31. ప్రతాపరుద్రీయమును పోలిన తెలుగు లక్షణ గ్రంథము

A. నరస భూపాలీయము B. కావ్యాలంకార చూడామణి C. రసార్ణవ సుధాకరం D. కవిజన మనోరంజని

32. ధీరత, ఇంద్రియనిగ్రహము కల కావ్యనాయకుడు -

A. ధీరలలితుడు B. ధీరశాంతుడు C. ధీరోదాత్తుడు D. ధీరోద్ధతుడు

33. దేశాంతరమందున్న ప్రియుని కొఱకు దుంఖించు కావ్య నాయిక-

A. ఖండిత B. ప్రోషిత భర్తృక C. కలహాంతరిత D. విప్రలబ్ధ

34. ఇది రసంగా పరిణమిస్తుంది -

A. అనుభావం B. విభావం C. సంచారిభావం D. స్థాయిభావం

35. "రవిబింబం బుపమింప ఛత్రమై శిరోరత్నమై శ్రవణాలంకృతమై "... ఈ పద్యపాదంలోని అలంకారం

A. ఉపమ B. ఉల్లేఖ C. ఉత్ప్రేక్ష D. అతిశయోక్తి

36. వాడికి వాడే సాటి - ఈ వాక్యంలోని అలంకారం

A. అనన్వయం B. ఉపమ C. రూపకం D. స్వభావోక్తి

37. హితకారిణీ సమాజ స్థాపకుడు -

A. రఘుపతి వెంకట రత్నం నాయుడు B. పిఠాపురం మహారాజు

C. కొక్కొండ వెంకటరత్నం పంతులు D. కందుకూరి వీరేశలింగం పంతులు

38. " ప్రాచీన సరణికి భరత వాక్యం నవీన సరణికి నాందీ వాక్యం " అని తిరుపతి వేంకట కవులను ప్రశంసించినవారు -

A. పింగళి లక్ష్మీ కాంతం B. విశ్వనాథ సత్యనారాయణ

C. వేలూరి శివరామశాస్త్రి D కాటూరి వేంకటేశ్వర రావు

39. శోకభీకర తిమిర లోకైక పతిగా తన్ను గురించి చెప్పుకొన్న కవి -

A. శ్రీ శ్రీ B. దేవుల పల్లి C. పఠాభి D. జాషువా

40. అణగారిన జాతుల ఆవేదనను సందేశ కావ్యంగా మలచినవారు -

A. శ్రీ శ్రీ B. నాయని సుబ్బారావు C. జాషువా D. కుసుమ ధర్మన్న

41. "కాపుర మొచ్చిన కన్నె పాపాయి ఇల్లు ఖాళీ చేసి వెళ్లి పోయాడు" - అన్న కవి

A. నాయని సుబ్బారావు B. కవికొండల వెంకట రావు

C. సండూరి సుబ్బారావు D. బసవరాజు అప్పారావు

42. "అల్పాక్షరముల ననల్పార్థ రచన కావించుటయ కాదె కవి వివేకంబు" - అని చెప్పినవాడు

A. పాల్కురికి సోమనాథుడు B. నన్నెచోడుడు C. తిక్కన D. చేమకూర వేంకట కవి

43. ఈ వరుసలో ఇమడని వ్యక్తి -

A. గుణనిధి B. యజ్ఞదత్తుడు C. సుకుమారుడు D. నిగమశర్మ

44. కిందివానిలో మూడింటితో సరిపడని సంధి రూపము -

A. గిరీశం B. కరీంద్రము C. మనీష D. భోగీశుడు

45. " సుకవి జీవించు ప్రజల నాలుకలయందు" – అని అన్న కవి

A. కృష్ణశాస్త్రి B. శ్రీశ్రీ C. వేమన D. జాషువా

46. తపాలా బంట్రోతు మీద కవిత రచించినవారు -

A. తిలక్ B. ఆరుద్ర C. పఠాభి D. సోమసుందర్

47. ఇది వైషయిక ఆధారానికి ఉదాహరణ -

A. ఘటమందు జలమున్నది B. మోక్షమునందు ఇచ్ఛకలదు

C. అందరియందును ఈశ్వరుడు కలడు D. ఆలయమందు దేవుడు కలడు

48. గో శబ్దానికి ద్వితీయా బహువచనం -

A. గవాన్ B. గా: C. గోన్ D. గవామ్

49. మిస్నేరు గ్రంథకర్త -

A. నాయని కృష్ణకుమారి B.హరి ఆదిశేషువు C.నేదునూరి గంగాధరం D. బిరుదురాజు రామరాజు

50. నియమపూర్వక విద్యా స్వీకారమును వ్యాకరణం లో ఇలా అంటారు -

A. వినియోగం B. నియోగం C. వియోగం D. ఉపయోగం

51. ఈ విద్యార్థులలో జయరామ్ బుద్ధిమంతుడు – ఇందలి షష్ఠీవిభక్తి

A. కారక షష్ఠి B. నిర్ధారణ షష్ఠి C. శేష షష్ఠి D. ఉపపద షష్ఠి

52. ఇది చిన్నయ సూరి వ్యాకరణం -

A. ఆంధ్ర శబ్దచింతామణి B. ఆంధ్ర కౌముది C. సూత్రాంధ్ర వ్యాకరణం D. తెలుగు వ్యారణం

53. " కావ్యం యశసే అర్థకృతే వ్యవహార విదే " .. అని కావ్యప్రయోజనాలను చెప్పినవాడు -

A. జగన్నాథుడు B. భామహుడు C. రుద్రటుడు D. మమ్మటుడు

54. మహాభారతమును వ్యతిరేక దృక్పథముతో విమర్శించినవారు -

A. పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి B. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి

C. నేరి నరసింహ శాస్త్రి D. జి.వి. సుబ్రహ్మణ్యం

55. క్షీణ కవిత్వాన్ని విమర్శిస్తూ కందుకూరి వీరేశలింగం రచించిన కావ్యం -

A. వివేకవర్ధిని B. సరస్వతీ నారద విలాపం C. పరమయోగి విలాసం D. అభాగ్యోపాఖ్యానం

56. అమలినశృంగార సిద్ధాంతంతో కావ్యరచన చేసినవారు -

A. చిలకమర్తి B. దువ్వూరి C. విశ్వనాథ D. రాయప్రోలు

57. భావకవిత్వాన్ని నిరసిస్తూ శుక్లపక్షం అనే కావ్యాన్ని రచించినవారు -

A. పరశురామపంతుల లింగమూర్తి B. అనంతపంతుల రామలింగస్వామి
C. మధునాపంతుల సత్యానారాయణ శాస్త్రి D. గుఱజాడ శ్రీరామమూర్తి

58. మైనారటీల అణచివేతపై వచ్చిన 'పుట్టుమచ్చ' కవిత వీరి రచన -

A. దేవీప్రియ B. ఇస్మాయిల్ C. ఖాదర్ మొహియుద్దీన్ D. యాకూబ్

59. విని తట్టుగోగల చేవ ఉంటే ఈ పుస్తకం తెరవండి – అని చలం ఈ రచనగురించి అన్నాడు -

A. మైదానం B. బ్రాహ్మణీకం C. అమీనా D. రామాయణ విషవృక్షం

60. "తాంబూలాలు ఇచ్చేశాను తన్నుకు చావండి" - ఈవాక్యం ఈ నాటకంలోది-

A. వరవిక్రయం B కన్యాశుల్కం C. బ్రాహ్మ వివాహం D. రక్తకన్నీరు

61. " పూత మెరుగులున్ పసిడి పూప బెడంగులు " – అని ఉత్పలమాలికలో కవిత్వలక్షం చెప్పినవాడు-

A. తిమ్మన B. భట్టుమూర్తి C. పెద్దన D. రాయలు

62. నేను నిన్న ఒక పుస్తకం చదివాను – అనేవాక్యంలో ఒక అనేది-

A. కేవలం సంఖ్యావాచకం B. నిశ్చయార్థకం, సంఖ్యావాచకం
C. సందేహాత్మకం, సంఖ్యావాచకం D. అనిర్దిష్టార్థకం,సంఖ్యావాచకం

63. పంచమవేదం అన్న రచన -

A. ఒకపురాణం B. ఒక ఇతిహాసం C. దళితసాహిత్య సంబంధి D. ఒక వైదిక గ్రంథం

64. " కేవల కల్పనాకథలు కృత్రిమ రత్నము లాద్య సత్కథల్ వావిరి పుట్టు రత్నములు " అన్న కవి -

A. అల్లసాని పెద్దన B. పింగళి సూరన C. మాదయగారి మల్లన D. రామరాజ భూషణుడు

65. చతుర్భుజుడు అనేది ఈ సమాసం-

A. ద్విగు B. కర్మధారయ C. తత్పురుష D. బహువ్రీహి

66. పాట అనే పదంలోని కృత్ప్రత్యయం -

A. కర్మార్థకం B. కర్త్రర్థకం C. భావార్థకం D. స్వార్థకం

67. ఈ క్రిందివానిలో ఒకటి వైరిసమాసం.అది-

A. నిర్దుష్టం B. నిరాడంబరం C. నిర్మోహమాటం D. నిరుద్యోగం

68. నాటకంలోని పాత్రల నేపథ్యంనుంచి కథాంశాన్ని సూచిస్తే -

A. విష్కంభం B. అంకాస్యం C. ప్రవేశకం D. చూళిక

69. వ్యాకరణంలో యణాదేశానికి వ్యతిరేకం -

A. సంప్రసారణం B. వృద్ధి C. గుణం D. సవర్ణదీర్ఘం

70. పండు కి వ్యతిరేక భావార్థకం -

A. పండక B. పండమి C. పండదు D. పండని

71. మూడుజన్మల వృత్తాంతం ప్రబంధంగా రచించినవాడు -

A. పెద్దన B. సోమన C. పింగళిసూరన D. శ్రీనాథుడు

72. నల్లద్రాక్ష పందిరి కవితా సంకలన కర్త -

A. కొలకలూరి ఇనాక్ B కల్యాణరావు C. సంజీవరావు D. ఎండ్లూరి సుధాకర్

73. ఇటీవల కేంద్రసాహిత్య అకాడమి బహుమతి పొందిన నవల -

A. కాంచన మృగం B. కాలుతున్న పూలతోట C. వెండి మేఘం D. అంటరాని వసంతం

74. 'మనం పాలిచ్చి పెంచిన జనంలో సగమే మనల్ని విభజించి పాలిస్తోంది' – అన్న రచయిత్రి-

A. జయప్రభ B. గోగు శ్యామల C. సావిత్రి D. కొండేపూడి నిర్మల

75. తరువోజలో ఈ గణాలు ఉంటాయి-

A. 3 ఇంద్ర-1 సూర్య-3ఇంద్ర-1సూ B. 3 ఇంద్ర-1సూర్య.3 ఇంద్ర

C. 1 సూర్య -2 ఇంద్ర-2 సూర్య D. 1 సూర్య-3 ఇంద్ర-2 చంద్ర-1సూర్య

********